'ఉర్దూ' ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

కడప అర్బన్ : త్వరలో నిర్వహించబోయే డిఎస్‌సిలో ఉర్దూ మీడియం ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్‌లాజంకు రూట రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి అసదుల్లా బాషా పేర్కొన్నారు. ఆదివారం వారు కడపలోని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా సరిపడ ఉపాధ్యాయులు లేక ఉర్దూ మీడియం విద్యార్థులు ఎంతో నష్ట పోయారని చెప్పారు. ఉపాధ్యాయులు లేకపోతే ఉర్దూ పాఠశాలలు మూత పడతాయని, రాబోయే డిఎస్‌సిలో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని కోరారు. వేల సంఖ్యలో అభ్యర్థులు ఉర్దూ మీడియం డిఇడి, బిఇడి పూర్తి చేసి డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులన్నింటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తానన్నారు.

అంగన్వాడీల గృహ నిర్బంధం

- చలో విజయవాడను అడ్డుకున్న పోలీసులు
- సిఐటియు, అంగన్వాడీ నాయకుల అరెస్టు
- 41వ రోజూ కొనసాగిన సమ్మె

కడప రైల్వేస్టేషన్‌లో అంగన్వాడీల చలో విజయవాడను అడ్డుకుంటున్న పోలీసులు

చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. లక్ష్మీదేవి

ప్రజాశక్తి - కడప అర్బన్

అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ 41 రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందించకపోవడంతో రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సిఐటియు నాయకులు అంగన్వాడీ నాయకులు సోమవారం విజయ వాడలో నిర్వహించే ధర్నాకు వెళ్లేందుకు సన్నద్ధ మయ్యారు. వారిని ఆదివారం పోలీసులు ఎక్కడికి అక్కడ అడ్డుకుని హౌస్ అరెస్ట్, పోలీస్ స్టేషన్లకు తరలించారు. కడప రైల్వేస్టేషన్‌లో విజయవాడకు రైలులో బయలుదేరిన వారిని అడ్డుకున్నారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవిని హౌస్ అరెస్టు చేశారు. కొంతమంది కార్యకర్తలను వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకులను, కార్యకర్తలను, ఆయాలను విజయవాడ వెళ్ల కుండా సమ్మెను మధ్యాహ్నం వరకు కొనసాగించారు. అనంతరం విజయవాడకు బయలుదేరేందుకు కార్యకర్తలు, ఆయాలు వెళ్లారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** ప్రజా ఉద్యమాలను ముందస్తు అక్రమ నోటీసులు ఇచ్చి అడ్డుకోవడం తగదు అని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా 41 రోజులు అవుతున్న కూడా ఇంతవరకు అంగన్వాడి సమస్యలు పరిష్క రించకుండా వారి సమస్య మీద పోరాడుతా ఉంటే, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ముందస్తు అక్రమ నోటీసులు ఇవ్వడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా న్యాయమైన అంగ న్వాడీ సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్రమ అరెస్టులు నోటీసులతో కార్మిక సమస్యలను పరి ష్కరించలేరని భవిష్య త్తులో ఉద్యమాలను మరి ంత ఉద్యమం చేస్తా మన్నారు. అంగన్వాడీ సమ స్యలు పరిష్కరించేం వరకు మా ఉద్య మం ఆగ దని ప్రభుత్వానికి గట్టిగా హెచ్చరిస్తు న్నామ న్నారు. కార్యక మంలో అంగన్వాడీ యూనియన్ పట్టణ కార్యదర్శి సుబ్బలక్ష్మి, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ కుమార్, సిఐటియు మున్సిపల్ కార్యదర్శి సల్మాన్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం డేవిడ్ రాజ్ పాల్గొన్నారు. **చాపాడు :** గత 41వ రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు ఆదివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకులు సుజాత మాట్లాడుతూ ప్రభుత్వం అంగ న్వాడీల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సామరస్యంగా నిరసన తెలియజేస్తున్నా బెదిరింపులకు దిగుతోందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

చాపాడులో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

సామ్రాజ్యవాద కుట్రలు బట్టబయలు చేసిన లెనిన్

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత వి.ఐ.లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం లెనిన్ శత వర్ధంతి సభ సిపిఎం జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి రామ మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్క్సిజం ఆకలింపు చేసుకుని రష్యాదేశపు కార్మిక వర్గాన్ని, రైతాంగాన్ని చైతన్యపరిచి నిరంకుశ రాచరిక జార్ చక్రవర్తి ప్రభుత్వాన్ని కూలదోసి, ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా కార్మిక రాజ్యాన్ని ఏర్పరచి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి పునాదులు వేసిన వి.ఐ.లెనిన్ 54 సంవత్సరాలు నిండకుండానే 1924, జనవరి 21వ తేదీన మరణించారని తెలిపారు. వారికి ఘన నివాళి అర్పిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల కనీస అవసరాలను విస్మరించి, అయోధ్య రామాలయాన్ని ఎన్నికల్లో చూపించి గెలవాలని ప్రయత్నం చేస్తుందని ఎద్దేవ చేశారు. బిజెపి ప్రమాదాన్ని గుర్తించకుండా ఓట్లు, సీట్ల కోసం వైసిపి, టిడిపి, జనసేన బిజెపి పొత్తుల కోసం ఆరులు చాచుతున్నాయని విమర్శించారు. దేశంలోని ప్రజలకు 75 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం కూడా సగటు రోజువారి ఆదాయం రూ.350కు మించి లేదని పేర్కొన్నారు. దేశ ప్రజలను బిచ్చగాళ్లుగా మార్చుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. 64శాతం దేశ ప్రజలు కడుతున్న జిఎస్‌టి పన్నులను మూడు శాతం ఉన్న దేశంలోని పెట్టుబడి దారి కార్పొరేట్ శతకోటేశ్వర్లకు రాయితీల రూపంలో ప్రజల కష్టార్జితాన్ని అప్పలంగా పంచి పెడుతున్నా, దేశంలోని బిజెపి యేతర ఆరు జాతీయ పార్టీలు, 33 ప్రాంతీయ పార్టీలు, ఏ ఒక్కటి కూడా ప్రశ్నించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్న రాజ్యాంగ వ్యవస్థలు సిబిఐ, ఐడి, ఈడీలను దుర్వినియోగం చేసి, ప్రతిపక్షాలు ప్రశ్నించకుండా బిజెపి నోరు మూయిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్.సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, వి.అన్వేష్, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, నాయకులు రామకృష్ణారెడ్డి, అబ్బాస్ వల్లి, వెంకటేశ్వర్లు, కిరణ్, మాధవరెడ్డి, గోపాలకృష్ణయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడారు. సిపిఎం సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** కార్మికవర్గ విముక్తి కోసం పోరాటం చేసిన సిద్ధాంత వేత్తల్లో లెనిన్, మార్క్స్‌కు సరిసమానమైన వ్యక్తి అని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సిపిఎం జెండా స్థూపం వద్ద లెనిన్ చిత్రపటానికి 100వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెనిన్ 1916లో సామ్రాజ్యవాదంపై అద్భుతమైన విశ్లేషణ చేశారన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, విద్యార్థి యువజన సంఘాల బాధ్యుడు ఏ. వినయ్ కుమార్, సిఐటియు ఆటోస్టాండ్ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సిపిఎం పార్టీ సభ్యులు బాబు, కమల్ బా ష సభ్యులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్

అధ్యాపక ఖాళీలను భర్తీ చేయాలని వినతి

కడప అర్బన్ : రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ కళాశాలల అధ్యాపక ఉద్యోగాలన్ని భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ద్రవిడ సురేష్ కోరారు. ఆదివారం ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎం.వి. రామచంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ లెక్చరర్ కేవలం 47 ఖాళీలే చూపిస్తున్నారని, గతంలో మిగిలి ఉన్నవే తాజా ఖాళీలు చూపించడం లేదని పేర్కొన్నారు. ఒక్కో జోన్ లో ఒక్కో సబ్జెక్ట్ కు ఒక్కో ఖాళీ కుడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ లెక్చరర్ 240 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని, ఇందులో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషకు ఒక ఖాళీ కుడా చూపించలేదని పేర్కొన్నారు. ప్రతి డిగ్రీ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ అనేవి తప్పనిసరిగా ఉండాల్సిన సబ్జెక్టులు వీటితో పాటు ఉర్దూ, పిజికల్ ఎడ్యుకేషన్, బయోటెక్నాలజీ, స్టాటిస్టిక్స్ వంటి ఇతర సబ్జెక్టులకు కుడా ఖాళీలు చూపించలేదన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకులు ఉన్నప్పటికీ అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి బి సంజీవ్, నాగార్జున పాల్గొన్నారు.

రాష్ట్ర కన్వీనర్‌గా మడక చక్రధర్

ప్రజాశక్తి - కడప

తెలుగుదేశం పార్టీ తొగట వీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్‌గా కడప జిల్లాకు చెందిన మడక చక్రధర్‌ను పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఆదివారం నియామక పాత్రాలను మడక చక్రధర్ అందు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గా తనను పార్టీ అధిష్టానం నియమించినందుకు నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి టిడిపి తొగటవీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో జిల్లాలో పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా చెప్పారు.

రాష్ట్రస్థాయి పురస్కారాలు అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణిలకు రాష్ట్రస్థాయి పురస్కారాలు రావడం అభినందనీయమని జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు, ప్రముఖ కథారచయిత షేక్‌హుస్సేన్ సత్యాగ్ని అన్నారు. ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకున్న ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణిలను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్‌హుస్సేన్ సత్యాగ్ని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే నంది నాటక పోటీల్లో మల్లికార్జున రెడ్డి రచించిన 'రాయలసీమ నాటక వికాసానికి' పురస్కారం లభించిందని పేర్కొన్నారు. జిల్లాలో అనేక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు చేస్తూ తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న నీలవేణికి ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా అవార్డు రావడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శి భూమిరెడ్డి స్వరూప రాణి, కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి.వి.సాయిప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ వెల్లాల వేంకటేశ్వరాచారి, డాక్టర్ ఎస్.రాజగోపాల రెడ్డి, డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ కోడూరు స్వతంత్రబాబు పాల్గొని అభినందనలు తెలియజేశారు. సత్కార గ్రహీతలతోపాటు మహాసభల్లో కీలకపాత్ర పోషించిన షేక్‌హుస్సేన్ సత్యాగ్ని దంపతులను, సంఘం గౌరవ సలహాదారులు అలపర్తి పిచ్చయ్య చౌదరిని ఘనంగా సన్మానించారు.



మూల మల్లికార్జునరెడ్డిని, నీలవేణిని సన్మానిస్తున్న ప్రముఖులు

పెండింగ్ పనులను
పరుగులు పెట్టిస్తాం

- రూ.20 కోట్లతో లీకేజీ పనులకు శ్రీకారం
- 85 జికెఎల్ఐ డ్రిప్ ఇరిగేషన్ సంపుల నిర్మాణం
- జిఎన్ఎస్ఎస్ పరిధిలోని ప్రాజెక్టుల్లో 23 టిఎంసిలు నిల్వ
- జిఎన్ఎస్ఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి - కడపప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు పనుల్ని పరుగులు పెట్టిస్తాం. రూ.400 కోట్లతో మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే ప్రయత్నం ఊపందుకుంది. ఉమ్మడి జిల్లాల్లోని చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టుల పరిధిలో తక్కువ వ్యయంతో కూడిన డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించాం. జికెఎల్ఐ పరిధి లోని డ్రిప్ ఇరిగేషన్ పనుల్లో భాగంగా చేపట్టిన 900 సంపుల్లో 85 సంపుల నిర్మాణ పనుల పూర్తి చేశాం. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్ద దైన మొగమేరు అక్విడక్ట్‌ను పూర్తి చేయడంపై దృష్టి సారించామని గాలేరు - నగరి సుజల స్రవంతి పథకం సూపరి ంటెండింగ్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డితో ముఖాముఖి...

అదనపు ఆయకట్టు వివరాలు తెలపండి?

ఉమ్మడి జిల్లాలో సుమారు ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టు సాగయోగ్యమైంది. రాష్ట్ర ప్రభుత్వం తక్కువ సమయంలో అదనపు ఆయకట్టుకు నీరందించడంపై దృష్టి సారించింది. ఇందులోభాగంగా 2024 డిసెంబర్ నాటికి జిఎన్ఎస్ఎస్ పరిధిలోని సర్వరాయసాగర్, వామికొండ ప్రాజెక్టుల పరిధిలోని 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించే దిశగా దృష్టి సారించింది.

జిఎన్ఎస్ఎస్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల వివరాలు?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఆరు చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టులున్నాయి. ఇందులో ఒకటి భారీ, ఐదు మధ్య తరహా ప్రాజెక్టులున్నాయి. గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాలెం, మైలవరం, సిబిఆర్ ప్రాజెక్టులున్నాయి.

ప్రాజెక్టుల నీటి నిల్వ పరిమాణమెంత?

జిఎన్ఎస్ఎస్ సాగునీటి ప్రాజెక్టులు 54.489 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం 23 టిఎంసిలు నిల్వ ఉన్నాయి.

డిస్ట్రిబ్యూటరీ పనుల వివరాలు తెలపండి?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఫేజ్-2లోని ప్యాకేజీ-1, ప్యాకేజీ -2, ప్యాకేజీ-3 పరిధిలోని గండికోట, సర్వరాయసాగర్, వామికొండ తదితర రిజర్వాయర్ల పరిధిలో భూసేకరణ ప్రక్రియ నడుస్తోంది. 372 కిలోమీటర్ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.400 కోట్ల వ్యయంతో మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని టెయిలెండ్ వరకు నీటిని అందించే అవకాశం ఉంది.

అదనపు ఆయకట్టు గురించి మాట్లాడండి?

జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ నిర్మాణాలకు రూ.200 నుంచి రూ.400 కోట్లు విడుదల చేస్తే జిల్లాలోని ఆరు లక్షల ఎకరాల్లో మూడు లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని అందిస్తాం. ఇందులో పులివెందుల నియోజకవర్గ పరిధిలోనే 1.66 లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంది. మిగిలిన తెలుగుంగ ప్రాజెక్టుల పరిధిలో అదనపు ఆయకట్టు అందు బాటులోకి వచ్చే అవకాశం ఉంది. పులివెందుల పరిధిలోని 1.65 లక్షల ఎకరాల్లో 1.25 లక్షల ఎకరాలు మైక్రో ఇరిగేషన్ కింద అందుబాటులోకి వస్తుంది. ఈమేరకు పిబిసి, మైలవరం, 350 కి.మీ, జికెఎల్ఐ కింద 70 కి.మీ మేర చిన్న కాలువలు, పంట కాలువలను పూర్తి చేయడం ద్వారా 30 వేల ఎకరాలకు, పిబిసి కింద 55,500 ఎకరాలకు గానూ 40 వేల ఎకరాలకు నీళ్లను అందించడం జరిగింది. జూన్ నాటికి మిగిలిన ఆయ కట్టుకు నీరందిస్తాం.

ఫేజ్-2లోని నాలుగవ ప్యాకేజీ గురించి వివరించండి?

జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2లోని నాలుగో ప్యాకేజీకి ఫారెస్టు సమస్య ఎదురవుతోంది. 119 కిలోమీటర్ నుంచి 240 కిలోమీటర్ వరకు నాలుగో ప్యాకేజీ ఉంటోంది. ఇందుకు 2500-2800 ఎకరాలను సేకరించాల్సి ఉంది. ఇందుకుగానూ రూ.2,550 కోట్లు ఫారెస్టు డిపార్టుమెంట్‌కు చెల్లించాల్సి ఉంది.

సర్వరాయసాగర్ లీకేజీ పనుల సంగతేమిటి?

రూ.212 కోట్లతో సర్వరాయసాగర్ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టాం. లీకేజీ పనులకు సంబంధించి రూ.12.10 కోట్లు, వామికొండ కింద రూ.8 కోట్ల వ్యయంతో కూడిన పనులు ప్రారంభించడమైంది. ప్రతిపాదనలు పంపించడమైంది. డిసెంబర్ నాటికి రిజర్వాయర్ కట్ట కింది భాగంలో నీటి లీకేజీని అరి కట్టడానికి అత్యాధునిక సాంకేతికతో గ్రౌటింగ్ పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాం.

మైక్రో ఇరిగేషన్ పనుల తీరుతెన్నుల గురించి వివరించండి?

రూ.1260 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టడమైంది. జికెఎల్ఐ పరిధిలోని 800 సంపుల్లో ఇప్పటికి 120 సంపులు పూర్తి చేయడమైంది. మిగిలిన నిర్మాణాలను పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఎల్ఎ సంబంధించిన సమస్య కొనసాగుతున్నందున ఆలస్యంగా సాగుతోంది. ఏదేమై నప్పటికీ సాధ్యమైన మేరకు త్వరితగతిన పూర్తి చేయ డానికి ప్రాధాన్యత ఇచ్చాం.

మైలవరం రిజర్వాయర్ల కట్టల పునరుద్ధరణ ఎప్పుడో?

గతేడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో కురిసిన అధిక వర్షాలు ధాటికి పోటెత్తిన వరదల కారణంగా మైలవరం, చిత్రావతి రిజర్వాయర్ల కట్టలు కుంగిన మాట వాస్త వమే. వీటి పునరుద్ధరణకు సంబందించి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. మైల వరం మరమ్మతులకు రూ.83 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించడమే ఆలస్యం.

కాలేటివాగు ప్రాజెక్టు పురోగతిని వివరించండి?

2025 మార్చి నాటికి కాలేటివాగు పనుల్ని పూర్తి చేస్తాం. పిఎల్ఆర్ కాంట్రాక్టు సంస్థ రూ.50030 కోట్లతో టెండరును దక్కించుకుంది. రూ.4,300 కోట్ల పనుల్లో ఇప్పటి వరకు 30 శాతం పనులు చేపట్టింది. కడప జిల్లాలో 40 వేలు, అన్నమయ్య జిల్లాలో లక్ష ఎకరాలు, చిత్తూరు జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాలు వెరసి 2.90 లక్షల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి రానుంది.

చిత్రావతి-ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల పురోగతి తెలపండి?

రూ.850 కోట్లతో చిత్రావతి- ఎర్రబలి ఎత్తిపోతల పనులు చేపట్టాం. రూ.250 కోట్ల మేర పనులు పూర్తి చేశాం. రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా పంపింగ్ చేయాల్సి ఉంది. ఇందులో వేముల, వేంపల్లి ప్రాంతాల్లోని ఆరు చెరువులను నింపాల్సి ఉంది. అనంతరం వేంపల్లిలోని గిడ్డంగివారిపల్లి చెరువును నీటిని సరఫరా చేయడం ద్వారా 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టు లభించే అవకాశం ఉంది. ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల వల్ల యుసిఐఎల్ పరిధిలోని ఆరు నిర్వాసిత గ్రామాలకు శుద్ధ జలాన్ని అందిస్తాం.

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పురోగతి ఎలా ఉంది?

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశాం. సుమారు రూ.ఎనిమిది వేల కోట్లతో పనుల్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కడప జిల్లాలో రూ.500 కోట్లతో జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ విస్తరణ, రూ.650 కోట్లతో గండికోట లిఫ్టు స్కీమ్ పను లతోపాటు మరో రూ.350 కోట్లతో ఇతర పనుల్ని చేపట్టడం జరిగింది. ఈలెక్కన ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 75 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది.

క్రీడలు ఆరోగ్యానికి మేలు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి

ప్రజాశక్తి - కడప

ఉద్యోగపరంగా నిత్యం బిజీగా ఉండే వారికి కాస్త ఊరటానిచ్చేందుకు, ఆరోగ్యపరంగా క్రీడలు మంచి వ్యాయామం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి. శ్రీదేవి అన్నారు. ఆదివారం కడప నగరం పకీరు పల్లెలోని పివిఆర్ స్పోర్ట్స్ కోచింగ్ సెంటర్‌లో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయశాఖ ఉద్యోగులకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని అన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి రిపబ్లిక్ డే సందర్భంగా బహుమతులు అందజేస్తామని చెప్పారు. హోరాహోరీగా నిర్వహించిన పోటీలలో న్యాయవాదులైన మంజునాథ్, మహీంద్రా నాయక్ విజేతలుగా నిలిచారు. రామారావు, నాగరాజు రన్నర్స్‌గా నిలిచారు. ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి గీత, జి. రామారావు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. ప్రదీప్ కుమార్, ఫ్యామిలీ కోర్టు జడ్జి ఇంతియాజ్ అహ్మద్, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీ.వీ.రాఘవరెడ్డి, ఉద్యోగ సంఘం నాయకులు భాస్కర్, నారపరెడ్డి, నాగరాజు, న్యాయశాఖ ఉద్యోగులు అహమ్మద్, చిన్నపరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరమణ, పరమేశు, ఆచారి, గోపి, న్యాయవాదులు, పివిఆర్ స్పోర్ట్స్ కోచింగ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐడిల కేసులో చర్యలు చేపట్టాలి : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్ నుంచి ఐఎఎస్‌లు పౌరుల ఓటర్లలో అజాగ్రత్త, అలసత్వం ప్రదర్శిస్తే మిమ్మల్ని ఎవ్వరు కాపాడలేరని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ఆదివారం పాత బస్టాండ్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అంటే ప్రధానంగా ఓటకు హక్కును కాపాడమే అన్నారు. అక్రమాలు జరుతుంటే చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత అధికారులు శిలా విగ్రహ లా ఉంటే చర్యలు తీసుకోకుండా సన్మానాలు చేస్తారా అని ప్రశ్నించారు. ఒక్కసారి చట్ట పరిధిలో దొంగ ఓట్లల్లో అక్రమాలు చేశారని అధికారులు ఇరుక్కుంటే వారిని ఎవరూ కాపాడలేరని పేర్కొన్నారు. పౌరుడు ఎన్నో ఆశలు పెట్టుకుని ఓటు అనే ఆయుధం ద్వారా సమాజాన్ని మార్చాలని ఆలోచనలో ఉంటే అలాంటి వారి ఓట్లు గల్లంతయితే వారికి జరిగిన ఎవరు తీరుస్తారని అన్నారు. ఇప్పటికి కొన్ని జిల్లాలలో తెలుగుదేశం పార్టీ పిర్యాదులను పట్టించుకోకుండా ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అట్టి అధికారులపై ఇసికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గుటూర్ నజీర్, నాయకులు రూపనగుడి హుస్సేన్, రాజంపేట అబ్దుల్ సలాం, బాబయ్య పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

మెగా డిఎస్‌సి ప్రకటన ఏమైంది? : డివైఎఫ్ఐ

కడప అర్బన్ : సంక్రాంతి పండుగ తర్వాత మెగా డిఎస్‌సి ప్రకటన చేస్తామని చెప్పిన బొత్స సత్యనారాయణ మాటలు ఏమయ్యాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ప్రశ్నించారు. ఆదివారం పాత బస్టాండ్‌లోని డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు నాలుగు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారన్నారు. డివైఎఫ్ఐ, డిఎస్‌సి అభ్యర్థులు కలిసి ఈనెలలో ఒకసారి విద్యా శాఖ కార్యాలయం, మరో సారి సిఎం క్యాంప్ కార్యాలయం వందలాది మందితో కలిసి ముట్టడి చేశామని స్పందించిన మంత్రి బొత్స సత్యనారయణ సంక్రాంతి పండుగ తర్వాత మెగా డిఎస్‌సి ప్రకటన ఉంటుందని మీడియా ద్వారా ప్రకటించారన్నారు. సంక్రాంతి వచ్చి పోయిందని, ఇంత వరకు డిఎస్సీ ఊసే లేదన్నారు. నిరుద్యోగ అభ్యర్థులను భ్రమలో ఉంచాలని మరో సారి మోసపూరిత హామీలు ఇవ్వడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. డిఎస్సీ కోసం సంవత్సరాల కొలది కుటుంబాలకు దూరంగా ఇతర ప్రాంతాలలో కోచింగ్ తీసుకుంటూ మనోవేదనతో సతమతం అవుతున్నారన్నారు. ఈనెల చివరి లోపల డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే డిఎస్‌సి అభ్యర్థులతో కలిసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

షర్మిలను కలిసిన విష్ణు ప్రీతంరెడ్డి

ప్రజాశక్తి - కడప

షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసిన విష్ణుప్రీతంరెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతంరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధురెడ్డి, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కడప నగరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్న వివరాలను వారు షర్మిల దృష్టికి తీసుకువచ్చారు. 2024 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్పందించిన ఆమె పార్టీని మరింత వేగంగా కడప నగరంలో, జిల్లాలో మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని ఈ సందర్భంగా చెప్పారు. **యూత్ కాంగ్రెస్ వేడుకలు..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల బాధితులు స్వీకరించిన శుభ సందర్భంగా ఆదివారం యూత్ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సుమంత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో విజయ ఢంకా మోగించబోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్యవంశీ యాదవ్, పులివెందుల యూత్ కాంగ్రెస్ కొమ్మది శ్రీ సాయి , యూత్ కాంగ్రెస్ నాయకులు చక్రి, ప్రభు కుమార్, శ్యామ్ కుమార్, వినోద్, చిన్న పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న సిఐ మస్తాన్

ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు పట్టణంలోని పెప్సీ గ్రౌండ్స్‌లో గణేష్ రాయల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను అర్బన్ సిఐ మస్తాన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీర దృఢత్వానికి అవసరమన్నారు. క్రీడాకారులకు గెలుపు, ఓటములు సాధారణమన్నారు. క్రీడల్లో పట్టుదలతో రాణించాలని తెలిపారు. ఈ టోర్నమెంట్లో 36 జట్లు పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.50,016, రెండవ బహుమతి రూ.30,016 ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ రమణ, టిడిపి నాయకులు పాశం మారుతి, లాయర్ కామనురు శ్రీనివాసులు, యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

పూసలకొట్టాలుకు నేడు ఎమ్మెల్యే రాక

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోని పుల్లూరు పంచాయతీ పూసలు కొట్టాలు గ్రామానికి సోమవారం శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి రానున్నారని వైసిపి మండలం అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళిమోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ రామ జన్మభూమి మందిరం, అయోధ్య రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట ఉత్సహం సందర్భంగా పూసల కొట్టలు గ్రామంలోని రామాలయం ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ జరగనుందని తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమానికి వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అంతర్రాష్ట్ర సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపిక

ప్రజాశక్తి - చాపాడు

కశ్యప్‌రెడ్డి

ఈనెల 23 నుండి గోవాలో జరుగుతున్న అంతర్రాష్ట్ర సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్‌కు మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని చిన్నయ్యగారిపల్లె గ్రామానికి చెందిన అంకిరెడ్డిపల్లి కశ్యప్‌రెడ్డి ఫేస్ బౌలింగ్ విభాగంలో రాష్ట్రం తరపున ఎంపికయ్యాడు. కశ్యప్‌రెడ్డి మైదుకూరులోని లిటిల్ స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 9వ తరగతి చదువు తున్నాడు. ఈ సందర్భంగా కశ్యప్‌రెడ్డి మాట్లా డుతూ కడప జిల్లా క్రికెట్ అసోసి యేషన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. గోవాలో జరుగుతున్న మ్యాచ్‌లలో మంచి ప్రతిభ కనబరుస్తానని ధీమా వ్యక్తం చేశాడు. రాష్ట్ర జట్టులో కశ్యప్‌రెడ్డి స్థానం సంపాదించడంపై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేడు 'గండి'చైర్మన్‌గా కృష్ణతేజ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - వేంపల్లె

కావలి కృష్ణతేజ

మండలంలోని వీరన్నగట్టుపల్లె గ్రామానికి చెందిన కావలి కృష్ణతేజ సోమవారం ఉదయం గండి దేవస్థానం చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చక్రాయపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి దేవస్థానం నూతన పాలక మండలిని 11 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి సహకారంతో రాయలసీమ కాపునాడు యవజన సంఘం ఉపాధ్యక్షుడు కావలి కృష్ణతేజను గండి దేవస్థానం చైర్మన్‌గా నియమించారు. దేవదాయ శాఖ అధికారులు పాలక మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. పాలక మండలి సభ్యులుగా వేంపల్లెకు చెందిన శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరు కానున్నట్లు కృష్ణతేజ తెలిపారు. ప్రమాణస్వీకారానికి వేంపల్లె, చక్రాయపేట మండలాల వైసిపి నేతలు, ప్రజలు అందరూ హాజరు కావాలని కోరారు.

చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

మత్స్యకారుల జీవనోపాధి కోసమే..

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మత్స్యకారుల జీవనోపాధి కోసమే బ్రహ్మంసాగర్‌లో చేప పిల్లలను వదులుతున్నామని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో పెంచిన చేప పిల్లలను ఆయన ఆదివారం బ్రహ్మంసాగర్‌లో వదిలారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. మత్స్యశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శాంతి మాట్లాడుతూ రెండు లక్షల 50 వేల చేప పిల్లలను బ్రహ్మంసాగర్‌లో వదిలినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సాయి ప్రత్యూష, మత్స్యశాఖ అధికారి కిరణ్, సూపరింటెండెంట్ మల్లికార్జున, ఎంపిపి వీర నారాయణరెడ్డి, జాతీయ మత్స్యకారుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు సోమయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వీధి దీపాల ఉపకరణాలు వితరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వీధి దీపాల సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో తన సొంత నిధులు రూ.25వేలు వెచ్చించి 4వ వార్డు కౌన్సిలర్, జేసియస్ ఇన్‌ఛార్జి పార్నపల్లి కిషోర్ వీధి దీపాల విద్యుత్ ఉపకరణాలను ఆదివారం వితరణ చేశారు. వాటిని లైన్‌మెన్ శంకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వార్డులో ఏ సమస్య ఉన్నా ప్రజలు తన దృష్టికి తెస్తే వెంటనే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఉపకరణాలను అందిస్తున్న కౌన్సిలర్ కిషోర్

28 నుంచి భవన నిర్మాణ కార్మికుల మహాసభలు

వేంపల్లె : భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీల్లో ప్రొద్దుటూరులో జరిగే 5వ మహాసభలను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజీ, ఉపాధ్యక్షుడు దస్తగిరి కోరారు. ఆదివారం వేంపల్లెలో మహాసభలకు చెందిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నూతన ఇసుక విధానం పేరుతో ఇసుక కొరత ఏర్పడిందన్నారు. కార్మికులు రమేష్

ట్రాఫిక్ కష్టాలు తీరేదెన్నడో..!

రోడ్లపైనే వాహనాల పార్కింగ్- ఇరువైపులా వ్యాపారాలు- ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. మండల కేంద్రం కావడం, అందులోనూ జాతీయ రహదారి కావడంతో నిత్యం వాహనాల రద్దీ అధి కంగా ఉంటుంది. ప్రధాన రహదారుల వెంబడి ద్విచక్ర వాహనాలు నిలవడం, చిరు వ్యాపారులు తోపుడుబండ్లపై రోడ్డుపైనే తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇది ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. పెరుగుతున్న వాహనాలకు సరిపడ పార్కింగ్ స్థలాలు లేకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణం. వాహనదారులు ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ సమస్యను జఠిలం చేస్తున్నారు. సమస్యపై అటు పోలీసులు ఇటు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజ లు ఆరోపిస్తున్నారు. అడపాదడపా రోడ్డుకు ఆను కొని పార్కింగ్ చేసిన వాహనాలకు నో పార్కింగ్ చలానాలు పోలీసులు వేస్తున్నారు. కానీ పట్టణంలో ఎక్కడ కూడా నో పార్కింగ్ సైన్ బోర్డులు మాత్రం కనిపించడం లేదు. నో పార్కింగ్ బోర్డులు లేకపో యినా నో పార్కింగ్ చలానాలు పోలీసులు విధిస్తున్నారని, పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటుచేయాలంటూ స్థానికులు వాపోతున్నారు. వేంపల్లి రోడ్డు, ముద్దనూరు రోడ్డులో పాదాచారులు నడుచుటకు వీలుగా ఫుట్ పాత్‌లు ఉన్నప్పటికీ దానిపై దుకాణా దారులు బోర్డులు ఏర్పాటు చేసుకోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు ఫుట్‌పాత్‌ల ముందు ద్విచక్ర వాహనాల పార్కింగ్ చేయడంతో పాదాచారులు రోడ్డుపైన నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాదా చారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పట్టణ పరిధిలో గత 15 రోజుల వ్యవధిలో ఏడు ప్రమాదాలు జరిగాయి. అందులో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇన్ని ప్రమాదాలు, ఇంతమంది మరణిస్తున్నా ఏమీ పట్ట నట్లు పోలీసులు, మున్సిపల్ అధికారులు వ్యవహ రిస్తుండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తు న్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు ఫుట్‌పా త్‌లు, ఆక్రమిత స్థలాలు వంటి పలు సమస్యలను గాలికి వదిలేశారని స్థానికులు ఆరోపి స్తున్నారు. పోలీసులు, పట్టణ ప్రణాళిక అధికా రులు కలిసి కట్టుగా పనిచేసి ట్రాఫిక్‌కు, ప్రమా దాలకు ప్రధా న కారణమైన పార్కింగ్ సమస్యను తొలగించి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఫుట్‌పాత్‌లపై ఉన్న దుకాణాల బోర్డులను తొలగించి పాదా చారులు నడిచేలా చర్యలు తీసు కోవాలని పోలీసులు, పట్టణ ప్రణాళిక అధికారులను కోరుతున్నారు.

సిగ్నల్స్ లేక అడ్డదిడ్డంగా వాహన రాకపోకలు

ఫుట్‌పాత్‌లపై బోర్డులు తొలగించకపోతే చర్యలు

ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా ఏర్పాటు చేయుటకు మున్సిపల్ కమిషనర్‌తో చర్చించాం. ఫుట్‌పాత్‌లపై దుకాణదారులు బోర్డులు తొల గించకపోతే చర్యలు తీసుకుంటాం. వాహనాల సంఖ్య పెరగడంతో కొంతమేర పార్కింగ్ సమస్య ఉన్నా కూడా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహ నాలు నిలపకుండా ఎప్పటికప్పుడు పోలీసులు చర్యలు తీసుకుం టున్నారు. వాహనదారులు పార్కింగ్ నిబంధనలు తప్పక పాటించాలి. ప్రజలు కూడా ట్రాఫిక్‌కు సమస్య లేకుండా పోలీసులకు సహకరించాలి.

- ఈశ్వరయ్య, సిఐ, ఎర్రగుంట్ల

త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తాం..

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేస్తున్నాం. పట్టణ ప్రణాళిక అధికారులు పోలీసుల సహకారంతో పది రోజుల్లో ఫుట్ పాత్‌లపై ఉన్న బోర్డులను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ స్థలం లేకపోవడంతో పార్కింగ్ సమస్యను తీర్చలేకున్నాం. వేంపల్లి రోడ్డు ప్రధాన రహదారి మధ్యలో కొద్దిమేర పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశాం.

- పగడాల జగన్నాథ్, మున్సిపల్ కమిషనర్

నిత్యావసర సరుకుల ధరలకు రెక్కలు

ఏమి కొనలేని స్థితిలో పేద, మధ్య తరగతి ప్రజలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నిత్యావసర సరుకులు కొనలేం.. తినలేమని పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. భారమవుతున్న జీవనం, కొం డెక్కిన ధరలతో ఎలా బతకాలని వారు ఆవేదన చెందుతున్నారు. మార్కెట్‌లో ప్రతి వస్తువు ధర ఆకాశాన్నంటుతోందని ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. నోట్లోకి ముద్ద దిగాలన్నా నోట్ల ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి. ఏ సరుకు ధర చూసినా భగ్గు మంటోందని అల్లాడిపోతున్నారు. రెక్కాడితే కాని డొక్క నిండని సామాన్య, మధ్య తరగతి కుటుం బాలపై ధరల ప్రభావం తీవ్రంగా ఉంది. రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలతో జనం విలవిలలాడుతున్నారు. ముందుగానే ఉపాధి లేక అల్లాడుతున్న పేద ప్రజలపై ధరల పెరుగుదల మూలిగే నక్కపై రోకటిపోటులా ఉందని వాపో తున్నారు. నిత్యావసర ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతుం డడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. 12 నెలల క్రితం ఉన్న ధరలకు ఇప్పుడు చూస్తే భారీగా పెరిగాయి. బియ్యం రూ.43 నుంచి రూ.60కు పెరిగాయి, కందిపప్పు రూ.106 నుంచి రూ.158, మినపప్పు రూ.115 నుంచి రూ.130, పెసరపప్పు రూ.105 నుంచి రూ.115, ఉల్లిగడ్డలు రూ.20 నుంచి రూ.40, తెల్లగడ్డలు రూ.100 నుంచి రూ.240, ఎండుమిర్చి రూ.200 నుంచి రూ.300కు పెరిగాయి. వీటితోపాటు కూరగాయల ధరలు కూడా పెరిగాయి. సామాన్య, మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. గత ఏడాది మాంసం ధర రూ.650కాగా, ప్రస్తు తం ధర రూ.800 ఉంది. మరో వైపు రోజు రోజుకూ పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ రేట్లతో వాహనదారులు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం నిత్యావసర వస్తువులరేట్లపై పడుతోందని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు.

నిత్యావసర సరుకులు, కూరగాయలు

కూలీ చేసుకుని జీవించడం కష్టమైంది..

కూలి పనికిపోతే రోజుకు రూ.200 వస్తాయి. దీంతో ఏమి కొనాలో, ఏమి తినాలో అర్థం కాని పరిస్థితి. మార్కెట్లో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బతుకుభారంగా మారుతోంది.

- లక్ష్మీదేవి, వ్యవసాయ కూలీ, పులివెందుల

బతుకు భారంగా మారింది..

ధరలు పెరగడం వల్ల పండ్ల వ్యాపారం పూర్తిగా తగ్గింది. గతంలో రోజుకు రూ.500 మిగిలేది. ప్రస్తుతం రూ.300 కూడా రావడం లేదు. ఇది రోజూ నిత్యవసరాలకు సరిపోతుంది. ఇంటి బాడుగ, కరెంట్ బిల్లు, ఇతర ఖర్చులు ఎలా కట్టాలి.

- రఫీ, తోపుడు బండి వ్యాపారి, పులివెందుల

రేషన్ షాపుల ద్వారా సరుకులు అందించాలి

గతంలో ప్రభుత్వంలో రేషన్ షాపుల ద్వారా బియ్యం, చక్కెరతోపాటు శనగలు, రాగులు, నూనె తదితర సరుకులను సరఫరా చేసేవారు. ప్రస్తుతం ప్రభుత్వం సలహా తీసుకుని నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తే సామాన్యుడికి కొంత ఊరట కలుగుతుంది.

- రమాదేవి, గృహిణి, పులివెందుల

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

'అందరిలా మాట్లాడితే ఊరుకునేది లేదు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తనను అందరిని మాట్లాడినట్లు మాట్లాడితే ఊరుకునేదిలేదని మాజీ ఎమ్మెల్యే ఎస్.వరదరాజులరెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఆదివారం వరద విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రాంతీయ సమావేశం కమలాపురంలో ఈనెల 19న భారీ జనసందోహం నడుమ విజయవంతం చేయడంపై నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సభకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తే ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రూ.500 డబ్బు, బిరియాని, మందు ఇచ్చి ప్రజలను పిలిచారని ఆరోపించారన్నారు. తాను ఒక్క రూపాయి డబ్బు కానీ, మద్యం, బిరియాని ఇచ్చిన దాఖలాల్లేవన్నారు. విజయవాడలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణకు ప్రభుత్వ బస్సులు పెట్టి తీసుకెళ్లారు. వారికి నీవు భోజనాలు పెట్టలేదా, డబ్బు మందు ఇచ్చారని నాకు తెలిసినా.. నిరాధార ఆరోపణలు చేయనన్నారు. ఒక్క రూపాయి డబ్బు ఎవరికైనా ఇచ్చానని చూపించమన్నారు. పరదాల చాటున దాక్కుని ప్రజల ముందుకు రాని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. అందరూ అవినీతిపరులు అని మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు మీ ముఖ్యమంత్రి ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. చంద్రబాబు ప్రజల నాయకుడన్నారు. ప్రొద్దుటూరు ఏమైనా ఎమ్మెల్యే రాచమల్లు జాగీరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మద్యం మీ సొంత నాయకుల కంపెనీల నుండి వస్తోందన్నారు. గతంలో రూ.70 మందు బాటిల్ నేడు రూ.220, జగన్ దగ్గరున్న నాయకుల కంపెనీలు బాగుపడ్డాయన్నారు.

'రాజకీయ ప్రత్యర్థులిరువురూ అసమర్థులే'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

'నా రాజకీయ ప్రత్యర్థులైన వరదరాజులరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఇరువురూ అసమర్థులే' అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. సగర (ఉప్పర) కులస్తులు వివాహాలు చేసుకునేందుకు అవసరమైన కల్యాణమండపం నిర్మాణానికి 1.25ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి రూ.75లక్షలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలోనూ, అనంతరం విడిగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడి వ్యాపారస్థులపై తాను పోలీసులతో దాడులు చేయించి నగదును స్వాధీనం చేసుకునేలా చేస్తున్నానని ఇరువురు చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఈ విధంగా చేయడం వ్యాపారులను ఇబ్బదిపెట్టడమే అని తాను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ద్వారా సిఎంకు తెలిపినానని, ఈ విషయమై మంగళవారం డిజిపిని కలువబోతున్నానన్నారు. పోలీసుల దాడులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. తనపై రాజకీయంగా బురదజల్లేందుకు ప్రవీణ్‌రెడ్డి, వరదరాజులరెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి, వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, సగర సంఘ నాయకుడు ఉప్పర మురళీధర్ పాల్గొన్నారు

సమావేశంలో చేతులెత్తి సమస్కరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

సొంత నిధులతో కల్వర్టు నిర్మాణం

ప్రజాశక్తి - వేంపల్లె

కల్వర్టుకు పనులు చేయిస్తున్న ఎంపిటిసి పద్మా రాజ్‌కుమార్

వేంపల్లెలోని 4వ ఎంపిటిసి పద్మా రాజ్‌కుమార్ సొంత డబ్బులతో కల్వర్టు పనుల నిర్మాణం చేపట్టారు. వేంపల్లెలోని గరుగువీధిలో పాత బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో కొద్ది రోజుల క్రితం కల్వర్టు దెబ్బతింది. ఈ విషయాన్ని ప్రజలు పంచాయతీ అధి.కారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో 4వ ఎంపిటిసి పద్మా రాజ్‌కుమార్ స్పందించి ఆదివారం సొంత నిధులతో కల్వర్టు పనులు చేయించారు. కల్వర్టుకు మరమ్మతులు చేయడంతో గరుగువీధి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు దెబ్బ తినడంతో మోటర్ బైకుల రాకపోకలకు చాలా ఇబ్బంది ఉండేదని అ ప్రాంత ప్రజలు చెప్పారు. పద్మా రాజ్‌కుమార్ వంటి ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సొంత డబ్బులతో పనులు చేయడంతో ప్రజల కష్టాలు తొలగి పోతున్నట్లు చెప్పారు.

పేదలను సంపన్నులను చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పేదలను సంపన్నులను చేయడమే టిడిపి లక్ష్యమని ఆ పార్టీ జమ్మలమడుగ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డికి గ్రామ నాయకులు శాలువాలు కప్పి, గజ మాలలు వేసి బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు, యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను పొందుపరిచిన కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని, జమ్మలమడుగులో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం జువారి కాలనీలో నివాసం ఉంటున్న కోడూరు గ్రామానికి చెందిన దాసరి రమణారెడ్డి టిడిపిలో చేరారు. దాసరి రమణారెడ్డి వైసిపిలో ఆరేళ్ల నుంచి జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, మండల ఇన్‌ఛార్జి జయరాం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల పార్టీ బాధ్యులు మోహన్‌రెడ్డి, తుమ్మలపల్లె గ్రామ నాయకులు గంగాధర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకట శివారెడ్డి, సురేంద్రారెడ్డి, సునీల్, వెంకటరమణారెడ్డి, గంగా కుమార్, జనసేన మండల కన్వీనర్ జగదీశ్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ముద్దనూరు :** టిడిపి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెనికలపాడు గ్రామంలో ఆదివారం భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు స్వస్తి పలకాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న భూపేష్‌రెడ్డి

దువ్వూరు : దువ్వూరు గ్రామానికి చెందిన పెచికలపాటి వెంకటసుబ్బయ్య వారి అనుచర వర్గంతో మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ బస్టాండు లేకపోవడం దారుణమన్నారు. మూత్రశాలలు లేకపోవడం వల్ల గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే దువ్వూరులో బస్టాండ్ నిర్మిస్తామని పుట్టా తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్పోత్ర మాట్లా డారు. అనంతరం బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బొరెడ్డి రమణారెడ్డి, పాపినేని రాంబాబు, కారపు సంజీవరెడ్డి, తాహిర్ హుస్సేన్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27న నంద్యాలలో రాయలసీమ నిజదర్శన దీక్ష

వనిపెంటలో కరపత్రాలను ఆవిష్కరించిన రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

రాయలసీమ అభివృద్ధి, రైతుల సాగునీటి పెండింగ్, నూతన ప్రాజెక్టుల కోసం నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో ఈనెల 27న జరిగే రాయలసీమ నిజదర్శన దీక్షను జయప్రదం చేయాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎవి రమణ పిలుపునిచ్చారు. రైతు సేవా సమితి నియోజకవర్గ, మండల నాయకులతో కలిసి మైదుకూరు మండలం వనిపెంటలో దీక్షకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎవి రమణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించే రాజులు రాయలసీమ వాసులైనా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడంలో, రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడంలో విఫలం అవుతున్నారన్నారు. రాయలసీమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ఇప్పటికైనా సమాజం పైన అవగాహన కలిగిన మేధావులు, విద్యావంతులు, యువకులు, రైతులు, రాయలసీమ హక్కుల పైన, రాయలసీమ అభివృద్ధి కోసం రాజకీ యాలకతీతంగా కార్యక్రమాల్లో భాగస్వాములై జయప్రదం చేయాలన్నారు. రాయలసీమ సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమలు, సమగ్ర అవగాహన కలిగిన బొజ్జ దశరథరామిరెడ్డి నాయకత్వంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో నంద్యాలలో జరుగు నిజదర్శన దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సేవా సమితి నాయకులు మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, మండల నాయకులు కత్తి నాగిరెడ్డి, నానుబాల శివయ్య, కోటయ్యగారి గురుశంకర్, వడ్డే శ్రీనివాసులు, పోలయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CILVIL JUDGE, ANANTHAPURAMU
H.M.O.P. No. 262/2023
Between:
Valmiki Sai Priyanka ...Petitioner
V/S
Inshad Sirivella ...Respondent
NOTICE TO RESPONDENT
To,
Inshad Sirivella S/o Siddaiah, D.No:2-7-380, Jandamanu Street, Pulivendula, YSR Kadapa District.
పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 30/01/2024 వ తేది నాడు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
R.BALAJI NAIK,
K.LAKSHMI
Advocates, Anantapuramu,
Cell:9032780175

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BADVEL
O.S.NO.411/2023
BETWEEN
Kopparapu Suresh Kumar, S/o Venkata Subbaiah, aged about 57 years, Hindu, Business, resident of Jayakrishna Hardware, Porumamilla Road, Badvel town & municipality, YSR Kadapa District.
....Plaintiff
--Vs--
Tiruveedhi Ganga Venkata Subbarao S/o Venkateshwara Rao, aged about 60 years, Hindu, Business, resident of Ashok Nagar, 2nd line, Badvel Town and Municipality, Kadapa district.
....Defendant
NOTICE TO DEFENDANT
పైన తెలిపిన వాది, ప్రతివాది అయిన మీ పైన ప్రామిషరీ నోటు తాలుకు నగదు వసూలు కొరకు పై తెలిపిన రాజశ్రీ కోర్టు యెదట దావా దాఖలు చేయడమైనది. సదరు దావా ఒఎస్ నెం. 411/2023లో మీరు హాజరగుటకు గాను కేసును 24.01.2024వ తేదీకి వాయిదా వేయిసి ఉన్నారు. కావున 24.01.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపు కొనవలెను. లేనంతట మీ పరోక్షమున కేసు తీర్మాని ంచబడును.
//By order of the Hon'ble Court//
Sri S.Ezaz Basha,
Advocate, Badvel.

IN THE COURT OR THE HON'BLE PRICIPAL DISTRICT JUDGE COURT AT : KURNOOL
M.V.O.P. No. 345/2019
P. Ashok Reddy ... Petitioner
Vs
Chakali Hemalatha and others ... Respondents
NOTICE TO RESPONDENTS NO. 4 & 6
4) కావేరి సానపల్లి, భర్త యస్. చంద్రమోహన్ రెడ్డి వెహికల్ ఓనర్, బేరింగ్ నెం. AP29PB3468, ఇంటి నెం. 3-90, వెంకట్రామ్‌పల్లి, తిప్పారెడ్డి, వైఎస్ఆర్ కడప జిల్లా "మరియు" ఆరవ రెస్పాండెంట్ అయిన
6) యస్. చంద్రమోహన్ రెడ్డి, తండ్రి యస్. నాగిరెడ్డి, వెహికల్ డ్రైవర్ బేరింగ్ నెం. AP29PB3468, ఇంటి నెం. 3-90, వెంకట్రామ్‌పల్లి, పెండ్లిమర్రి, వైఎస్ఆర్ కడప జిల్లా.
పై నెం. MVOP No. లో P. Ashok Reddy 26-7-2016 వ తేదిన రోడ్డు ప్రమాదంలో గాయపడినాడు అని అతనికి నష్టపరిహారంగా మూడు లక్షల రూపాయలు (3,00,000) ఇందుపైన అర్జీ దాఖలు చేసిన రోజు నుండి 12% ప్రకారం వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోర్టు నందు అర్జీ దాఖలు చేసినారు. ఇందులో నాలుగు మరియు ఆరవ రెస్పాండెంట్స్ (6,4 రెస్పాండెంట్స్) అయిన మీకు ఆక్షేపణలు ఉన్న 15-2-2024వ తేది పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరు అయి తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీరుమానించబడును.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
U. Satyapal Reddy,
G.P. Syam Sundar
Y. Mohan Raju,
Advocates, Kurnool.